**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 30.12.2017.**

# నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
# ట్రాఫిక్ మరియు వేడుకల నిభందనలు

నూతన సంవత్సర సంబరాలను మనమందరం ఎంతో ఉత్తేజంగా మరియు ఉత్సాహంగా జరుపుకుందాం. క్రొత్త సంవత్సరము ప్రతి ఒక్కరికీ ఎన్నో క్రొత్త ఆశలను క్రొత్త ఆకాంక్షలను తీసుకువస్తుంది. మన రాష్ట్రం నవ్యాంధ్ర ప్రదేశ్ మరియు కలల రాజధానిగా రూపుదిద్దుకుంటున్న విజయవాడ నగరం మనకు ఎంతో ప్రత్యేకమైనది. మన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఎన్నో ఆశలు మరియు ఆకాంక్షతో ఎదురు చూస్తున్నాము. నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఎంతో ఉత్సాహంగా, అనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ వేడుకలను నిర్వహించుకోవడానికి (ది.31.12.2017న రాత్రి) కొన్ని నియమాలను సూచిస్తున్నాము.

➪ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రోడ్లపై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కొన్ని ముఖ్య ప్రదేశాలలో రోడ్ బ్లాక్స్ మరియు చెకింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రోడ్లపై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కొన్ని ముఖ్య ప్రదేశాలలో బి.ఆర్.టి.ఎస్. రోడ్డు, ఎం.జి.రోడ్డు, ఏలూరు రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, ప్రకాశం బ్యారేజీ, ఇన్నర్ రింగ్‌రోడ్డు, ప్రకాశం రోడ్డు లలో ప్రతి 250 మీటర్లకు రోడ్ బ్లాక్స్ మరియు చెకింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. **(ది.31.12.17 రాత్రి 8 గంటల నుండి 01.01.2018 ఉదయం 4 గంటల వరకు తాగివాహనాలను నడిపే వారిని తనిఖీ చేయబడును)** విజయవాడ అంతట సుమారుగా 50 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఆ యొక్క వాహన తనిఖీలను బాడీవార్న్ కెమేరాల ద్వారా పూర్తి వీడియో రికార్డింగ్ చేయబడును.

➪ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సి.వి.ఆర్, అవుటర్ రింగ్ రోడ్డు మరియు పి.సి.ఆర్ ఫ్లైఓవర్‌లు మూసివేయడం జరుగుతుంది.

➪ మద్యం సేవించి వాహనాలను నడుపవద్దు. పార్టీ వేడుకలకు వెళ్ళే వారు తప్పనిసరిగా తమతో పాటు మద్యం సేవించని వ్యక్తిని డ్రైవింగ్ కోసం వెంట తీసుకువెళ్ళాలని సూచించడమైనది. మద్యం సేవించిన వారు ఇతర వ్యక్తులకు ఎటువంటి ప్రమాదం తలపెట్టకుండా బ్రీత్ ఎనలైజర్‌లతో చెకింగ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. 2017 సంవత్సరంలో ఇప్పటి వరకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 5,498 మందిని అదుపులోకి తీసుకుని వారి వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరుపర్చగా 207 మందికి జైలు శిక్ష విధించడం జరిగింది. అలాగే 111 మందికి స్వచ్ఛంద ట్రాఫిక్ క్రమబద్దీకరణ డ్యూటీ నిర్వహించమని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

➪ మైనర్‌లు వాహనాలను తోలుతూ పట్టుబడితే వారియొక్క తల్లి దండ్రులను మోటారు వాహన చట్టం సెక్షన్ 182, 183 ప్రకారం భాద్యులను చేస్తు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

➪ త్రాగి వాహనాలను నడుపుతూ పట్టబడిన వారి యొక్క వివిరాలను ఆధార్ నెంబర్‌తో సహా పాస్‌ఫోర్టు, వీసా, జాబ్ వెరిఫికేషన్ సంభందిత వివరాలకు అనుసంధానం చేయడం జరుగుతుంది.

(మిగతాది రెండవ పేజీలో..)

- నూతన సంవత్సర సందర్భంగా వివిధ సంస్థలు మరియు వ్యక్తులు జరుపతలపెడుతున్న ప్రతి కార్యక్రమానికి పోలీసు మరియు ఫైర్, ఎక్సైజ్, మున్సిఫల్ కార్పోరేషన్, ఎలక్ట్రసిటీ శాఖల అనుమతి తప్పనిసరి. కార్యక్రమ నిర్వాహకులు తప్పని సరిగా ఆహుతుల భద్రతా మరియు రక్షణ ఏర్పాటు చూసుకుంటామని అండర్ టేకింగ్ ఇవ్వాలి.

- కార్యక్రమ నిర్వాహకులు 21 సంవత్సరాలలోపు మైనర్‌లకు మద్యం పోయకూడదు. అలా చేసిన వారిపై చట్ట ప్రకార చర్యతీసుకోవడం జరుగుతుంది. బార్‌లు, రెస్టారెంట్‌లు, హోటల్స్ మరియు పోలీసు అనుమతి పొంది నిర్వహించుకునే కార్యక్రమాలలో డాన్సులు మరియు అశ్లీల నృత్యాలు నిషేదం. మరియు అసాంఘిక, అసభ్యకర కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

- నూతన సంవత్సర సందర్భంగా అర్ధరాత్రి 12.30 గంట వరకు వివిధ వ్యాపార సంస్థలు నిర్వహించడానికి పోలీసు అనుమతి తీసుకోవాలి.

- నిర్ణీత సమయాలకు మించి వైన్ షాపులు నిర్వహించే యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకొనబడును. అంతే కాకుండా మైనర్‌లకు మద్యం పంపిణి చేయకూడదు అలా చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును. వైన్‌షాపులలో సి.సి టీవీలను ఏర్పాటు చేయవలెను.

- విజయవాడ నగర పోలీసు నగర ప్రజలను పూర్తి ఆహ్లాద మరియు అనంద కరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవలసినదిగా కోరుతున్నాము.

- 30 డెసిబుల్స్ కంటే ఎక్కువ గల హారన్‌లను గాని మైకులను గాని ఉపమోగించిన వారిపై చట్ట ప్రకారం చర్యతీసుకోవడం జరుగుతుంది.

- మోటారు సైకిళ్ళకు సైలెన్సర్‌లు తీసి వేసి శబ్ధ కాలుష్యాన్ని పెంచి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.

- తల్లి దండ్రులు తమ పిల్లలు సంతోషంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోడానికి తగిన భద్రతా చర్యలు తీసుకోండి.

- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పలువురు తమ కుటుంబ సభ్యులతో మరియు మహిళలు నగరంలో తిరిగే సమయంలో వారిని టీజ్/కామెంట్స్ చేసి ఇబ్బందులకు గురి చేయవద్దు.

- నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేకించి యువకులు విచ్చల విడిగా మోటారు వాహనాలు నడుపడం, స్పీడ్ డ్రైవింగ్, బైక్ రేస్‌లు మరియు త్రిపుల్ రైడింగ్ చేయరాదు. అసందర్భంగా రోడ్లపై గట్టిగా అరుస్తూ చుట్టు ప్రక్కల వారిని భయభ్రాంతులకు లోను చేయవద్దు.

- బహిరంగ ప్రదేశాల్లో మరియు ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రదేశాల్లో బాణాసంచా కాల్చొద్దు.

- నూతన సంవత్సర సందర్భంగా వివిధ సంస్థలు జరుప బడుతున్న కార్యక్రమాలకు రాత్రి 12.30 గంటల వరకు మాత్రమే అనుమతి ఇవ్వబడుతుంది.

- ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ మరియు సీటుబెల్ట్‌ను ధరించాలి లేని ఎడలా వరి వాహనాలు సీజ్ చేయబడును.

(మిగతాది మూడవ పేజీలో..)

**నూతన సంవత్సరం సందర్భంగా నగర ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురైనా డయల్ 100కు సమాచారం అందించగలరు**

మరొక్కసారి విజయవాడ ప్రజలందరికీ నూ తన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ 2018వ సంవత్సరాన్ని మరింత ఆనందదాయకంగా మరియు మన నగరం నేర రహితంగా చేయడానికి మీ అందరి సహకారాన్ని ఆకాంక్షిస్తున్నాను.

**పోలీస్ కమీషనర్**
**విజయవాడ సిటీ.**